క్లుప్తంగా

బీజేపీని బలోపేతం చేయాలి

జఫర్‌గఢ్: బూత్ స్థాయిలో బీజేపీని మరింత బలోపేతం చేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్‌గౌడ్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక రామాలయం ఆవరణలో పార్టీ మండల అధ్యక్షుడు తౌటి సురేష్‌గౌడ్ అధ్యక్షతన మండల కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నాయకులు అంజిరెడ్డి, ఎండి వలిపాష, బుర్ర తిరుపతిగౌడ్, నాగేష్‌గౌడ్, యాకస్వామి, శ్రీను, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'కడియం గెలుపునకు కృషి'

చిల్పూరు: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాలలో మంగళవారం సర్పంచ్ మామిడాల లింగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడమే కాకుండా కేసీఆర్ మూడో సారి సీఎం అవుతారని అన్నారు. ఎంపీటీసీ ఉమసమ్మయ్య, చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు, జనగాం యాదగిరి, గజ్జెల దామోదర్, ఇల్లందుల సుదర్శన్, నీల రాజు, వెంకటస్వామి, హరిబాబు, రాజుబాబు, విజయ్ పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ క్రీడాకారుల ఎంపిక

లింగాలఘణపురం: ఈ నెల 29న మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి మంగళవారం ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ పోటీలకు 14 నుంచి 17 ఏళ్ల లోపు బాలబాలికలు, విద్యార్థులను ఎంపికచేయడం జరుగుతుందని, ఒక్కొక్క పాఠశాల నుంచి ఒక్కో క్రీడకు ముగ్గురిని మాత్రమే ఆయా పాఠశాలల నుంచి మండల స్థాయికి పంపించాలని మండల క్రీడా కార్యదర్శి కిష్టయ్య వివరించారు.

'మూడో సారి బీఆర్ఎస్‌దే అధికారం'

జఫర్‌గఢ్: రాష్ట్రంలో మూడో సారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జిల్లా నాయకుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తలతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌ను గెలిపించడం ఖాయమన్నారు. ఇల్లందుల శ్రీనివాస్, కుల్లా మోహన్‌రావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల ప్రవీణ్ మోగిలి, సొసైటీ వైస్ చైర్మన్ మోగిపాక నర్సింగం, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



లింగాలఘణపురం: మండల కేంద్రంలోని శుభాంజలి మండల సమాఖ్య భవనంలో మహిళలకు తాగునీటి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి మంగళవారం రూ.70వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల నీటి ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని వాటర్ ట్యాంక్ నిర్మాణం, పైప్‌లైన్ తదితర పనులకు సొంతంగా నిధులు ఇస్తున్నానని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపీఎం శంకరయ్య, సీసీలు శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లేశం, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.18 లక్షల జెడ్పీటీసీ నిధులు విడుదల

మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ.18లక్షలు విడుదల చేసినట్లు చెప్పారు. ఈ పనుల ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. క్లస్టర్ సొసైటీ చైర్మన్ ఉపేందర్, వైస్ చైర్మన్ భాస్కర్, మార్కెట్ డైరెక్టర్ అంజనేయులు, పీఏసీఎస్ డైరెక్టర్ బాలరాజు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



అలీ (ఫైల్)

కొడకండ్ల: గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయాలైన గిర్నితండాకు చెందిన షేక్ సయ్యద్ అలీ హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నర్సంపేటకు చెందిన సయ్యద్ అలీ గత 20 ఏళ్ల క్రితం జీవనోపాధి కోసం గిర్నితండాకు వచ్చి రెడిస్ సెంటర్ నడుపుకుంటూ కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 24వ తేదీ తెల్లవారుజామున జనగామ–సూర్యాపేట హైవేపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు కాగా హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మంగళవారం పోస్టుమార్టం అనంతరం గిర్నితండాకు తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

నవరాత్రి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. మంగళవారం పలు మండపాల వద్ద కుంకుమార్చనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు, మహిళలు పాల్గొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్



జనగామ: కుర్మవాడ వినాయక మండపంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాటి బీరప్ప



జనగామ: 27వ వార్డు కూరగాయల మార్కెట్ మండపంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు



బచ్చన్నపేట: వినాయకుడి వద్ద కుంకుమార్చన చేస్తున్న మహిళలు



స్టేషన్‌ఘన్‌పూర్: విశ్వేశ్వర మండపం వద్ద..



దేవరుప్పుల: సీతారాంపురం అనాథ శరణాలయంలో అన్నదానం



జనగామ: వీవర్స్ కాలనీలో అన్నదానం కోసం బియ్యం అందించిన డీసీసీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి



జనగామ: పాతబీటు బజారులో చేపట్టిన అన్నదానం ప్రారంభిస్తున్న కౌన్సిలర్ హరిశ్చంద్రగుప్త



జఫర్‌గఢ్: ఆర్యవైశ్య భవనంలో..



నర్మెట: మచ్చుపహాడ్‌లో..



చిల్పూరు: మల్కాపూర్‌లో..



తరిగొప్పుల: బట్టల బజార్‌లో అన్నదానం



రఘునాథపల్లిలో ..

దివ్యాంగుడికి చేయూత



దేవరుప్పుల: విద్యుత్‌శాఖలో తాత్కాలికంగా విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో మండల కేంద్రానికి చెందిన గొడిశాల వెంకటేష్ ఒక చేయి కోల్పోయి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలిసి పెద్దమడూరు వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారి, బీఆర్ఎస్ యువజన నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ చేయూతనిస్తానని తన దాతృత్వాన్ని ప్రకటించారు. బాధితుడు వెంకటేష్‌కు ఆధునిక ఎలక్ట్రికల్ కృత్రిమ చేయి అమర్చేందుకు పెట్టించేందుకు సదరు ఆస్పత్రి వర్గాలతో ఎస్టిమేషన్ వేయించి సిద్ధం చేశారు. ఈ మేరకు మంగళవారం దేవరుప్పులలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, కారుపోతుల శ్రీనివాస్ చేతుల మీదుగా దివ్యాంగుడికి రూ.75 వేలు తొలుత అందజేశారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గొడిశాల మల్లేష్, తీగల సత్యయ్య, భిక్షపతి, సారంగపాణి, సందీప్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల..

రఘునాథపల్లి: వెల్ది గ్రామానికి చెందిన సంకె నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, మంగళవారం స్నేహితుడి దశదిన కర్మలో 1998–99 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి .రూ.10 వేల నగదు, 50 కేజీల బియ్యం అందజేశారు.

చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తి ఆచరణీయం

జనగామ: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తి ఆదర్శనీయమైందని జెడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ పట్టణ రజక వాడలో చాకలి ఐలమ్మ 128వ జయంతి ఉత్సవాల్లో నిర్మించిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆయనతోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్యలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వీవర్స్ కాలనీలో యాంత్రిక దోబీఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మొక్కలు నాటారు. వార్డు కౌన్సిలర్ ఊడుగుల శ్రీలత రమేష్, కో ఆప్షన్ మెంబర్ నర్సింగ్ నవ్యశ్రీ, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు బల్లెంగుల వెంకటేశ్వర్లు, పట్టణ గౌరవ అధ్యక్షుడు ఉల్లెంగుల రాములు, కృష్ణ, శివకుమార్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్, మున్సిపల్ చైర్‌పర్సన్

చిల్పూరుగుట్ట ఆలయ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

చిల్పూరు: పాలకుర్తి నియోజకవర్గంలోని వల్మిడిలో ఇటీవల ఆలయాన్ని పునఃనిర్మాణం చేసినట్లుగా చిల్పూరుగుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేసే విధంగా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులను మంజూరు చేయిస్తానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ చిల్పూరు గ్రామ ముఖ్య కార్యకర్తలు, కులసంఘాలతో ఆత్మీయ సమావేశం సర్పంచ్ ఉద్దెమారి రాజకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆహ్వానం మేరకు బుగులు వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, చైర్మన్ శ్రీధర్‌రావు, ఎంపీపీ సరితబాలరాజు, ధర్మకర్తలు కాలువాలతో సన్మానించి, పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సరిత, సర్పంచ్ రాజకుమార్‌లు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు కావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు రమేష్‌నాయక్, మహేందర్, మాచర్ల స్వామి, పొన్నం శ్రీను, కుమార్, లింగయ్య, రాజ్‌మహ్మద్, నారగోని రాజు ఉన్నారు.



ఆలయ ప్రాంగణంలో మాట్లాడుతున్న కడియం

అవయవదానానికి ముందుకు రావాలి



శివరాజేయాదవ్‌కు సర్టిఫికెట్ అందజేస్తున్న మధుకర్‌యాదవ్

రఘునాథపల్లి: ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడే అవయవదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మండలంలోని కోమల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ మధుకర్‌యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం కోమల్ల ఆస్పత్రికి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జనుక శివరాజేయాదవ్ అవయవదానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా శివరాజేయాదవ్‌ను అభినందించి ఆర్గాన్ డొనేషన్ (ప్లెడ్జ్ సర్టిఫికెట్) అందజేసి మధుకర్‌యాదవ్ మాట్లాడారు. మరణానంతరం మన అవయవాలు ఇతరుల బతికేందుకు దోహదపడుతున్నాయంటే అంతకు మించి సంతృప్తి ఏముంటుందన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై కడియం విమర్శలు అర్థరహితం



మాట్లాడుతున్న కీసర దిలీప్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: ఎమ్మెల్సీ కడియం శ్రీహరి విద్యావంతుడై ఉండి కాంగ్రెస్ పార్టీపై అర్థరహిత విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని, ఒక్కసారి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని పార్టీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి అన్నారు. డివిజన్‌కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ లేదు, లీడర్ లేదు అంటూ కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కడియం ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మేస్థితిలో లేరని, రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఇందిర ఆధ్వర్యంలో కాంగ్రెస్ విజయబావుటా ఎగురవేయడం ఖాయమన్నారు. భాస్కర్, అనిల్, వెంకటయ్య, ఎల్లయ్య, మహేందర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, వసంత్, పద్మ, ప్రశాంత్, నరేష్, రజనీకర్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి



గైకాడి అనిల్, ఎస్సై

నర్మెట: గణేశ్ నిమజ్జనాల సమయంలో డీజేలు వినియోగించరాదని, పోలీసుల నియమాలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని స్థానిక ఎస్సై గైకాడి అనిల్‌కుమార్ తెలిపారు. మద్యం తాగడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, డీజేలతో నృత్యాలు చేయడం, శాంతి భద్రతలకు విఘాతం కల్పించినా కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటే డయల్ 100కు, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

డీజే సౌండ్స్ నిషేధం

దేవరుప్పుల: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన భజన మండలిలు నిమజ్జనం ర్యాలీలో డీజే సౌండ్ సిస్టమ్‌ను ప్రభుత్వం నిషేధించినట్లు దేవరుప్పుల ఎస్సై కొంగరి క్రమకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు అనివార్యమన్నారు.

బచ్చన్నపేట: వినాయక నిమజ్జనంలో డీజే సౌండ్ సిస్టమ్‌లను వినియోగించరాదని, నిబంధనలను అతిక్రమిస్తే వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు అప్పగిస్తామని ఎస్సై కంకల నవీన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూడాలన్నారు.

బైక్ దొంగ అరెస్ట్

- రెండు వాహనాల స్వాధీనం
- డీసీపీ పి.సీతారాం వెల్లడి

జనగామ: జిల్లాలో వరుస బైక్ చోరీలకు పాల్పడుతున్న దొంగను పట్టుకుని రిమాండ్‌కు పంపించినట్లు డీసీపీ పి.సీతారాం తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదాద్రిభువనగిరి జిల్లా గుండాల మండలం నూనెగూడెం గ్రామానికి చెందిన తూనమ్ మనోహర్ అలియాస్ మను తాగుడుకు బానిసగా మారి, డబ్బుల కోసం దొంగతనాలను ఎంచుకున్నాడన్నారు. సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశ్యాతో ఈ ఏడాది మార్చి మూడో వారంలో జనగామ మండలం పెంబర్తిలో ఓ ఇంటి ముందు పార్కు చేసిన బైక్‌ను అర్ధరాత్రి ఎత్తుకెళ్లారన్నారు. తిరిగి జనగామ పట్టణంలోని విజయలక్ష్మీ హాస్పిటల్ ఏరియాలో పార్కింగ్‌లో ఉంచిన మరో ద్విచక్ర వాహనం ఎత్తుకెళ్లారన్నారు. బైక్ దొంగను పట్టుకునేందుకు పోలీసులు నిఘా పెంచగా, మంగళవారం పట్టణంలోని సూర్యాపేట రోడ్డు సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారన్నారు. యాక్టివా బైక్‌పై ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు అలర్ట్ కాగా, సదరు దొంగ తప్పించుకునే ప్రయత్నంలో వెంటబడి పట్టుకోవడం జరిగిందన్నారు. దొంగ వద్ద ఉన్న రూ.1.25లక్షల విలువ చేసే రెండు బైక్‌లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. సమావేశంలో ఎస్సై సృజన్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న డీసీపీ పి.సీతారాం

వాహనదారులు ధ్రువపత్రాలు కలిగి ఉండాలి

నర్మెట/తరిగొప్పుల: వాహనదారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సీఐ నాగబాబు అన్నారు. ఉమ్మడి మండలాల సరిహద్దు మరియపురంలో మంగళవారం విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేటు, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్రవాహన చోదకులు హెల్మెట్ తప్పని ధరించాలని, నిషేధిత పదార్థాలను రవాణా చేయరాదని అన్నారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు గైకాడి అనిల్ కుమార్, దూడిమెట్ల నరేష్ యాదవ్, రెండు మండలాల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

ధీర వనిత చాకలి ఐలమ్మ

సాక్షి నెట్‌వర్క్: భూమి కోసం, భుక్తి కోసం నిజాం, దేశ్‌ముఖ్ ఆరాచకత్వాన్ని ఎదిరించిన ధీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాలు, రజక సంఘం నాయకులు ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. నేటి సమాజంలో ప్రతి మహిళ ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య తదితరులు



జనగామ రూరల్: బీఎస్పీ ఆధ్వర్యంలో..



రఘునాథపల్లిలో..



పాలకుర్తి: నివాళులర్పిస్తున్న ఏసీపీ రఘుచందర్, పోలీసులు



లింగాలఘణపురంలో..



దేవరుప్పుల: తహసీల్‌లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ హుస్సేన్ తదితరులు



జనగామ రూరల్: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



నర్మెట: రజక సంఘం ఆధ్వర్యంలో..



తరిగొప్పులలో..

సత్యపాల్ రెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలి

జనగామ రూరల్: విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు భావాజాలంతో ఉద్యమించి చివరి వరకు పార్టీలోనే కొనసాగిన గొప్ప ఉద్యమకారుడు గంగసాని సత్యపాల్‌రెడ్డి అని సీపీఐ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అది సాయన్న, మంగళంపల్లి జనార్దన్, సుగుణమ్మ, సోమయ్య, మధు పాల్గొన్నారు.

తల్లి పాలే శిశువుకు శ్రేష్ఠం

చిల్పూరు/కొడకండ్ల/దేవరుప్పుల: తల్లిపాలే శిశువుకు శ్రేష్ఠమని ఐసీడీఎస్ అధికారులు అన్నారు. పలు గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసోత్సవాలు మంగళవారం కొనసాగాయి. ఈ సందర్భంగా పోషక ఆహారం, చిరుధాన్యాలు, పరిశుభ్రతపై పిల్లలు, తల్లులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో సీడీపీఓ, సూపర్‌వైజర్లు, ప్రజాప్రతినిధులు, ఐసీడీఎస్ సిబ్బంది, ఆశాలు, ఆయాలు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధి పనుల పరిశీలన

జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి (జి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జెడ్పీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. త్వరలో పనులు పూర్తి కానున్నట్లు ఆమె తెలిపారు. పర్స్ ఇన్‌స్పెక్టర్ లింగమూర్తి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, ప్రిన్సిపాల్ సీతారామయ్య తదితరులు ఉన్నారు.

పుస్తకాల పంపిణీ

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు మంగళవారం పెద్ద బాలశిక్ష పుస్తకాలను పంపిణీ చేసినట్లు ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'స్వచ్ఛతాహీ సేవా'

బచ్చన్నపేట: గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మంగళవారం పలు గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, జీపీ సిబ్బంది శ్మశాన వాటికలు, క్రీడాప్రాంగణాలు, నర్సరీలు, వీధుల్లో శ్రమదానం చేశారు. ఎంపీడీఓ, సూపరింటెండెంట్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నియామకం



కొడకండ్ల: కొడకండ్ల మండలం పాకాల గ్రామానికి చెందిన జిలుకర రవికుమార్‌ను బీఎస్పీ క్రిస్టియన్ రాష్ట్ర కో–ఆర్డినేటర్‌గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు అందజేశారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల అందజేత

జఫర్‌గఢ్: రెండు నెలల క్రితం వేర్వేరు చోట్ల పోగొట్టుకున్న రెండు మొబైల్ ఫోన్లను స్థానిక ఎస్సై మహేందర్ బాధిత యువకులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొండాపూర్ గ్రామానికి చెందిన మంద నారాయణరెడ్డికి రూ.50 వేల విలువ చేసే ఫోన్, తమ్మడపల్లి (జి)కి చెందిన అంబటి రాజు రూ.20 వేల విలువ చేసే ఫోన్లు పోవడం జరిగిందన్నారు. ఈ విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనిపెట్టి వారికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

అగ్నివీర్‌కు ఏబీవీ విద్యార్థుల ఎంపిక

జనగామ రూరల్: ఇటీవల ఖమ్మం జిల్లాలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సెప్టెంబర్ 1నుంచి 8వ తేదీ వరకు అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో ఏబీవీ డిగ్రీ కళాశాల నుంచి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ఇద్దరు విద్యార్థులు వి.రాకేష్, పి.భరత్ ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఎ.నర్సయ్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం కళాశాలలో విద్యార్థులను ఆయన అభినందించారు.

అక్టోబర్ 3న బహిరంగ వేలం

పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో అక్టోబర్ 3న మంగళవారం ఉదయం 11 గంటలకు కొబ్బరికాయలు, పూజాసామగ్రి (అభిషేకం, వాహనపూజ సామగ్రి మినహాయించి), తలనీలాలు పోగు చేసుకునే హక్కు కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు ఈనెల 29 నుంచి అక్టోబర్ 2న సాయంత్రం 5గంటలలోపు రూ.1,000 చెల్లించి షెడ్యూల్ పొందాలని ఆమె కోరారు.

మచ్చుపహాడ్‌కు దేవాదుల నీరు అందించాలి

నర్మెట: మచ్చుపహాడ్ మల్లన్నగండి ద్వారా సాగు నీటిని అందించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండలాల కన్వీనర్, జిల్లా నాయకులు పెద్దిరాజిరెడ్డి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులతో మంగళవారం హైదరాబాద్‌లో పల్లాను కలిసి పరిస్థితులను వివరించగా దేవాదుల నీటిని అందించేందుకు కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు పల్లాను కాలువాలతో పుష్పగుచ్ఛం అందజేశారు.